నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 6 ఫిబ్రవరి 2025 11 పేజీలు

# విద్యార్థులకు.. అపార్ కార్డ్..






- విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర
- అపార్ కార్డ్ పేరుతో వన్ నేషన్-వన్ ఐడీ' కార్డు
- ఆధార్ తరహాలో అపార్ కార్డ్..

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

వన్ నేషన్-వన్ ఐడీ' కార్డు పేరుతో 'ఆధార్' తరహాలో విద్యార్థుల కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.విద్యార్థి ఎల్‌కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు.. అన్ని వివరాలు ఇందులో ఉండనున్నాయి. పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు వీలుగా ఈ కార్డు ఉపయోగపడేలా చేయనుంది కేంద్ర ప్రభుత్వం. అపార్ పేరుతో 'వన్ నేషన్-వన్ ఐడీ' కార్డును అందుబాటులోకి తీసుకురానున్నారు. 2లో..

### జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు

## కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

- ఆలయ పరిసరాలను శానిటేషన్ చేయించాలి
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య కొడిమ్యాల**

ఈ నెల 8 నుండి 12 వ తేదీ వరకు వరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుత ుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.



బుధవారం కొడిమ్యాల మండలం లోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల(జాతర) జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి దేవాలయం తరపున చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. సుమారుగా 10 వేల మంది భక్తులు వచ్చే (మిగతా 2లో)

## కరీంనగర్‌లో కిడ్నాప్ కలకలం

- కిడ్నాప్ కు గురైన మైనర్ బాలిక
- బలవంతంగా పెళ్లి చేసే యత్నం
- 24 గంటల వ్యవధిలో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మైనర్ బాలిక కిడ్నాప్ కు గురైనది.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించి నిందితుల ఆచూకి కనిపెట్టి అరెస్ట్ చేసినారు.కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం (మిగతా 2లో)

### బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి బి ఫాం అందజేసిన

## రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి బీఫామ్ ను బుధవారం రోజున హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



### సైబర్ నేరాల, సైబర్ భద్రతపై

## ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- జిల్లా వ్యాప్తంగా " సైబర్ జాగరూకత దివస్"
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం "సైబర్ జాగరూకతా దివస్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు (మిగతా 2లో)



# విద్యార్థులకు... అపార్ కార్డ్..

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ (Automated Permanent Academic Account Registry - APAAR) గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుంది. 'వన్ నేషన్- వన్ ఐడీ' పేరుతో 17 అంకెలుండే ఈ కార్డులు ఇచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోం ది. కొన్ని రాష్ట్రాల్లోని విద్యార్థులకు ఇప్పటికే ప్రయోగాత్మకంగా అందించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఈ కార్డు జారీ చేయనున్నారు. అపార్ కార్డు పేరుతో దీన్ని తీసుకురానున్నారు. అపార్‌కార్డ్ అంటే ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (Automated Permanent Academic Account Registry - APAAR). కేంద్రప్రభుత్వం అపార్ కార్డ్ పేరుతో వన్ నేషన్-వన్ ఐడీ' కార్డును అందుబాటులోకి తీసుకురానుంది. విద్యార్థులకు ఈ గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని అన్ని రాష్ట్రాలు, యూటీలను కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది.ఆధార్‌తో అనుసంధానం చేసిన ఈ ప్రత్యేక సంఖ్యను నమోదుచేస్తే చాలు.. విద్యార్థి కుటుంబ వివరాలు, మార్కుల సర్టిఫికేట్లు తదితర వివరాలన్నీతెలుసుకోవచ్చు. ప్రవేశ పరీక్షల దరఖాస్తుల్లోనూ ఈ సంఖ్యను నమోదుచేస్తే సరిపోతుంది. అంకెలున్న నంబర్ ఈ కార్డుతో దేశంలో కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర పొందుపరిచేలా చేస్తోంది కేంద్రం. ఈ కొత్త కార్డును ఆధార్ సంఖ్యతోపాటు 'అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ)' అనే ఎడ్యులాకర్‌కు అనుసంధానించడం జరుగుతుంది. ఈ అపార్ నెంబర్‌నే విద్యార్థి జీవితకాల ఐడీగా పరిగణించనున్నారు. దీంట్లో విద్యార్థి అకడమిక్ జర్నీ, విద్యా ప్రయాణం, విజయాలు అన్నింటిని పొందుపరచనున్నారు. అవసరమైన సమయంలో ట్రాక్ చేయొచ్చని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

# జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గుట్ట పైన తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపిడివో స్వరూప ను ఆదేశించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు.భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఆర్టీసీ బస్సులను కచ్చితంగా ట్రిప్స్ వేయాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఇబ్బందులు తలెత్తకుండా నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి (జాతర) బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేయటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు,సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పార్కింగ్ స్థలంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కొండ చివరి ప్రాంతం అయినందున భక్తులు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఫోటోలు తీసుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రమాద సూచికల బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు అర్చన చేసి కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, ఇంచార్జీ డిపివొ మదన్ మోహన్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ,నల్లగొండ గుట్ట ఆలయ ఈవొ వెంకన్న, తహశీల్దార్ రమేష్, ఎంపిడివో స్వరూప, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

*(మొదటి పేజీ తరువాయి)*

జాగృత దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణే లక్ష్యంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు ప్రస్తుత%శ్% ఒ ఎల్ ఎక్స్ మోసాలు, ఎ పి కె ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, క్రిప్టో కరెన్సీ మో, పిరమిడ్ ఎమ్మెల్ఎం మోసాలు వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి.ఈ కార్యక్రమం లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్‌దే

## - కాంగ్రెస్ పార్టీలో యూత్‌కి పెద్దపీట
## - సిఎం నాయకత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లోఅభివృద్ధి
## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో యువజన కాంగ్రెస్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ కు గెలుపు అని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం కరీంనగర్ పట్టణం లోని ENగార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన ఆత్మీయ సమ్మేళనంజరిగింది.ఈ యువజన రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా యువత కష్ట పడి పని చేయాలనీ పిలుపునిచ్చారు... తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో అద్భుతంగా ముందుకు వెళ్తుందని అన్నారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఉంటుందని.. కరీంనగర్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం శుభపరిణీయమని పేర్కొ న్నారు.. కాంగ్రెస్ ప్రభు త్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిం దని గుర్తు చేశారు... నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని.. వాటన్నిటిని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు.. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగు లకు జీతాలు ఇస్తుందని గుర్తు చేశారు.. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ ప్రకటించగానే ఆయన గెలుపు ఖాయమైందని.. ఉమ్మడి కరీంన గర్ జిల్లా నుండి నరేందర్ రెడ్డి కి అత్యధిక మెజార్టీ ఇస్తామని వెల్లడించారు.. రానున్న 20 రోజుల్లో ప్రతి యువజన కార్యకర్త ఒక్కొక్కరు 200 ఓట్లు వేయించాలని పిలుపు నిచ్చారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపులో యువజన కాంగ్రెస్ పాత్ర ఉంటుందని పునరుద్ఘాటించారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధా న్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పాడాల రాహుల్, అవినాష్ గౌడ్, వెంకటేష్, ముత్యం శంకర్,ఫహద్ బీరం రాజేష్ గుర్రం వాసు, మునిగంటి అనిల్, , బండి కిషన్ రెడ్డి, ఆంక్ష రెడ్డి, వినూత్న రెడ్డి ,జెరిపోతుల వాసు,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుని మృతి

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం మంగేళ గ్రామా నికి చెందిన తోడవేని రాములు (26) చికిత్స పొందు తూ బుధ వారం మృతి చెంది నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు. గత కొన్ని రోజుల నుండి దుబాయ్ కి వెళ్లి వస్తూ అప్పుల బాధతో జీవి తంపై విరక్తి చెంది గత నెల 26 న పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేశాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని భార్య తోడవేని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## CHANGE OF NAME

WHEREAS the above named KOMALLA VASUDEV, S/o. Late Adi Reddy, R/o. Guniparthi Village of Kamalapur Mandal of Hanma konda District, is myclient. And the mother name of my client is KOMALLA PUSHPAMMA. That this name is recorded in her Pass Port, Aadhar Card and in PAN Card. But in the Pass Port of my client vide no. G1889963, his mother's name is mistakenly recorded as KOMALLA PUSHPA. That my client declares that the above mentioned two nam es i.e., KOMALLA PUSHPAMMA and PUSHPA are one and the same and both the names belong to his mother only.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# కరీంనగర్ లో కిడ్నాప్ కలకలం

*(మొదటి పేజీ తరువాయి)*

కరీంనగర్ జిల్లా రామడుగు మండలము, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కర్ర కంటి ఏ కర్ర నరేష్, కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలము, వెల్ది గ్రామానికి చెందిన బాణాల శ్రావణ్, నల్లగొండ జిల్లా, బొప్పారం పోస్ట్ , కాసం గోడే గ్రామానికి చెందిన , కర్ని ఏ గౌరారపు కళ్యాణి,కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, మోదుగుల గూడెం గ్రామానికి చెందిన కర్నే సుమలత నలుగురు కలిసి నిందితులు కుట్ర పూరితంగా మైనర్ బాలికను మాయమాటలు చెప్పి కారులో అపహరించి, బలవంతంగా పెళ్లి చేసుకునే ప్రయత్నం చేశారు.పోలీసులకు అందిన సమాచారంతో కరీంనగర్ టూ టౌన్ పోలీసులు తక్షణమే స్పందించి, సాంకేతిక ఆధారాలు, నిఘా వ్యవస్థ ను ఉపయోగించి ఎంతో శ్రమించి నిందితులను పలుప్రాంతాల్లో గుర్తించి అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం సాధ్యమైందని ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.ప్రధాన నిందితుడు గతంలో కూడా మైనర్ వివాహానికి పాల్పడిన ఘటనలలో నేరచరిత్ర కలిగివున్నాడు. దర్యాప్తు సమయంలో నిందితులు సాక్ష్యాలను తొలగించేందుకు వారి ఫోన్లు, సిమ్ కార్డులు ధ్వంసం చేసినట్లు తేలిందని తెలిపారు. మైనర్ బాలికలను లేదా మహిళలను వేధించినా లేదా ఇబ్బంది పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించి నిందితుల ఆచూకి కనిపెట్టి అరెస్ట్ చేసినందుకు గాను టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, వారి సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. మైనర్ బాలికను క్షేమంగా తిరిగి అప్పగించినందుకు బాధితురాలి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు.

# మహంకాళి దేవి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు

## - పుణ్యాహవాచనం నిర్వహిస్తున్న వేద పండితులు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో మహంకాళి దేవి ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగ ప్రారంభమయింది. బుధవారం గురువందనం గోపూజ గణపతి పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం పంచగవ్య ప్రాసన దైవ నాంది యాగశాల అఖండ దీపా స్థాపన నవగ్రహ ఆరాధన విశేష అష్ట ద్రవ్య సహిత సహస్ర మోధక గణపతి హోమాం ఆవాహిత దేవత హవనం సాయంత్రం ప్రదోషకాల పూజ జలాధివాసము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు కన్నుల పండువగా వేద పండితుల మంత్రోత్సవాల నడుమ నిర్వహిస్తున్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 6 ఫిబ్రవరి 2025



# సర్పంచ్‌లా పెండింగు బిల్లులు వెంటనే చెల్లించాలి

## - బి.ఆర్.ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య

**సూర్య చందుర్తి**



పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెల సమగ్ర అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని బి.ఆర్.ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. తాజా మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిల్లులకై పోరాడుతున్న తాజా మాజీ సర్పంచ్ల అరెస్టును తీవ్రంగా ఖండించారు. పెండింగ్ బిల్లులకై తాజా మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కమిటీ ఇచ్చిన "చలో సెక్రటేరియట్" సీఎం ఇల్లు" "మంత్రుల ఇండ్ల ముట్టడి" పిలుపు మేరకు చందుర్తి మండల తాజా మాజీ సర్పంచ్లను పోలీసులు అదుపులోకి తీసుకొని సుమారు 5 గంటల పాటు చందుర్తి పోలీస్ స్టేషన్లో ఉంచారు. పోలీసుల అదుపులో ఉన్న తాజా మాజీ సర్పంచ్లకు సంఘీభావం తెలిపిన అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ గత ఐదేళ్లలో సర్పంచులు గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు, వైకుంఠధామాలు, అలాగే ప్రతి గ్రామపంచాయతీకి వాటర్ ట్యాంకరు తోపాటు ట్రాక్టర్లను సమకూర్చి నిరంతరం వీధులన్నీ పచ్చదనం పరిశుభ్రతతో నింపారని కొనియాడారు. గ్రామాల్లో సిసి రోడ్లు, కమ్యూనిటీ భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను అప్పులు తెచ్చి మరి అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేశారని, అయినప్పటికీ 14 నెలలుగా బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ సర్కార్ కాలయాపన చేస్తుందని విమర్శించారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక పలువురు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకోవడం విషాదకరమని విచారం వ్యక్తం చేశారు. తమకు అనుకూలమైన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం సర్పంచ్ల పై కక్షగట్టి కాలయాపన చేయడం తగదని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ల ఫోరం జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ దుమ్మ ఆనంద్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ డప్పుల అశోక్, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఆయిల్ లేని కమలాకర్ రావు, చిలుక అంజి బాబు, లింగంపల్లి కరుణాకర్, మేకల పరిసరాములు, గట్టు లక్ష్మీనారాయణ, రాపల్లి గంగాధర్ తదితరులు పపాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి ఏవో కి నీతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను తొలగించి,4 కోడ్ లుగా విభజించి,ఏప్రిల్ 1 నుండి అమలు చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో సైతం కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలు కార్మికులకు కొద్దో-గొప్పో ఉపయోగ పడేవని,కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల కార్మికులకు సమ్మె చేసే హక్కు,కనీస వేతనాల చట్టం లాంటి అనేక కార్మిక చట్టాలు కార్మికులు కోల్పోవాల్సి వస్తుందన్నారు.రైతు చట్టాలకు వ్యతిరేకంగా 2 సంవత్సరాలుగా ఢిల్లీ సరిహద్దుల్లో నిరసనలు జరిగినా కేంద్రం పెడచెవినపెట్టి, రైతులతో ఎలాంటి చర్చలు జరపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు,జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,బీడీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెవి అనసూర్య,దుంద్రపెల్లి రవీందర్,మీసం లక్ష్మన్,గాజుల పోశెట్టి,శ్రీరాముల నర్సయ్య, కోకాపెల్లి శాంత,పెంట శ్రీనివాస్,పెంట లింగం, నర్సింగోజి మారుతి,పండుగ పోచమల్లు, శ్రావన పెల్లి మల్లేషం,పందుల భీమయ్యా,పెంట మల్లయ్య తదితర కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల స్థాయి సమావేశం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం సూచన మేరకు వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకుల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం మాట్లాడుతూ బీసీలు నూటికి 60 శాతం ఉన్న విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో తమ వాటా తమకు దక్కేవరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. మన పిల్లల భావితరాలు బాగుండాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మారవేణి మహేష్, వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్, మండల యూత్ అధ్యక్షులు దయ్యాల అంజి,ఉపాధ్యక్షులు సిర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జోగిని పెల్లి మల్లేశం, కార్యదర్శి మాడుగుల చిన్న లింబాద్రి, భూత ప్రశాంత్, కోశాధికారి గోడ చిన్న వెంకటి, అడవిపదిర కోశాధికారి వెలుగు మహేష్, కార్యవర్గ సభ్యులు దేశరాజు సత్తయ్య, తిరుపతి, బండారి మహేష్,గొడుగు సతీష్, సుంకరి దేవరాజు, సట్ల దేవరాజు, ఏలం బోడ ప్రవీణ్, బూత్ హరీష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- శనిగరపు రజినీకాంత్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ పిలుపునిచ్చారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా4వ మహాసభలు అంకారపు నరసయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు.మహాసభల ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్య సోషలిజం లక్ష్యాలతో కూడిన జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు సిద్ధం కావాలనివారు పిలుపునిచ్చారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,మెస్,కాస్మొటిక్ చార్జీలను విడుదల చేయడం లేదన్నారు.గురుకులాల సమస్యలను పరిష్కరించడం, యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ ను,యూనివర్సిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకుండా విద్యార్థుల పై అదనపు భారం మోపోతుంది, కార్పొరేట్ కళాశాల లో ఫీజుల దోపిడీని అరికట్టడం లేదన్నారు. విద్యార్థులు సమస్యలపై ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్ ఎర్రవెల్లి నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్, కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఉపాధ్యక్షులు మనోజ్,రాకేష్ సహాయ కార్యదర్శి కళ్యాణ్ ఆదిత్య, సాయి భరత్,శివ అశ్విని, సంజన వివిధ మండలాల డెలిగేట్స్ పాల్గొన్నారు.

## కులగణన సర్వే తప్పుడు తడకలు

**సూర్య బోయినపల్లి**

కులగణన సర్వే తప్పుడు తడకలుగా చేశారని బోయినపల్లి మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అజ్జు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభా పదేళ్లలో కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాకుండా తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం హాస్యాస్పదం అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన సెస్ రిటైర్డ్ ఉద్యోగి మద్దూరి రాంరెడ్డి గారి తల్లి శంకరవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, కోనరావుపేట సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య యాదవ్,వైస్ చైర్మన్ భూమారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కాసర్ల మల్లారెడ్డి, లింగారెడ్డి, శివతేజ రావు తదితరులు ఉన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణపై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.విజయలక్ష్మి**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు కుట్టు మిషన్ శిక్షణపై సర్టిఫికెట్ కోర్సును బుధవారం ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల చదువుతోపాటు జీవితంలో కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉపయోగపడుతుందని , తర్వాత బతుకు భరోసాకు ఈ శిక్షణ ఎంతగానో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపక బృందం ధర్మపురి శ్రావణ్, ఆది విష్ణు, బిక్షమయ్య, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్,భార్గవి,దీపిక, శైలజ పాల్గొన్నారు.

## మండలనికి సీఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్ మంజూరు

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని 23 గ్రామాలకు సి ఆర్ ఆర్ గ్రాంట్ (గ్రామీణ రోడ్డు నిర్మాణం) (ఎస్సీ సబ్ ప్లాన్) నిధుల నుండి ఒక కోటి అరవై లక్షలు గ్రామాలలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజిల నిర్మాణాల కోసం చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కేటాయించినందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,మండల ప్రజాల తరుపున,మండల కాంగ్రెస్ నాయకుల తరుపున అభివృద్ధి కోసం ప్రత్యేకించి నిధులు కేటాయించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ అన్యాయం

**- రిజర్వేషన్ల లెక్కలు తప్పులతడక**

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ ప్రకటించడం అన్యాయమని, రిజర్వేషన్ల లెక్కలు తప్పుల తడక అని జై తెలంగాణ మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం రోజు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లు మాల సామాజిక వర్గాన్ని తడి గుడ్డతో గొంతు కోశారని మాల సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని మండిపడ్డారు. తెలంగాణలో ఉన్న మాలలంతా వ్యతిరేకిస్తున్నామని అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలు తగలబెట్టి రాస్తారోకోలు చేయాలని దోసల చంద్రం పిలుపునిచ్చారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు లక్కం బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు,దూసల శంకర్, మద్దెల బాలరాజు, దుబాసి నాంపల్లి, నాంపల్లి రామచంద్రం స్వామి, బాలకిషన్ రాములు రామచంద్రం భాగ్య గౌర సుగుణ నరసవ్వ సువర్ణ సుగుణ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 6 ఫిబ్రవరి 2025 4

# చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసులో బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నాయకులు బుధవారం మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని కేంద్రంలో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దాని ద్వారా బిసి లందరికీ రుణాలను అందించాలని దేశంలో కూడా జనగణనలో కులగణన కూడా చేపట్టాలి. అంతరించిపోతున్న కులవృత్తులవారిని ఆదుకోవాలి. బిసి లకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించాలని బిసిలను అన్ని రంగాల్లో ఆర్థికంగా ఆదుకోవాలని బిసి లను ఆర్థికంగా సామాజికంగా అనగనతొక్కుతున్నా రు. కేంద్రంలో రాష్ట్రంలో బిసి లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి చట్టబద్ధత కల్పించాలని చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. మన రిజర్వేషన్లు సాధించుకోవడానికి బిసి కులసంఘాలు ఏకమై పోరాటం చేయడానికి సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా తాజాగా చేసిన బడ్జెట్ లో కేవలం రూ. 2500 కోట్లు మాత్రమే కేటాయించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బిసి ల అభివృద్ధి కోసం కేంద్రం తక్కువగా బడ్జెట్ కేటాయించడం వివక్షగమని బిసి సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కేటాయింపులు బిసి ల సంక్షేమానికి సరిపోవని, సామాజిక న్యాయానికి పెద్ద ద్రోహమని నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతిరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుంటే ఆమరణ నిరాహారదీక్షలు చేపడుతామని, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా బిసిల ఆత్మగౌరవంతో ఈ ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ స్మార్ట్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, మేరు సంఘం నాయకులు వెన్న మహేష్, రాపర్తి గణేష్, రాగిల్ల నారాయణ, గట్ల రమేష్, . రమేష్, మాడిశెట్టి మల్లేశం, గట్ల రాధా కిషన్, జి. ధర్మయ్య, మాడిశెట్టి కిరణ్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లిని గెంటేసిన కొడుకు

**- ఆర్డీవోను ఆశ్రయించిన తల్లి - కేసు నమోదు**

**సూర్య, జగిత్యాల**



కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్నవారిని వదిలించుకుంటున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నర్సవ్వ( 80) అనే వృద్ధ తల్లిని ఆమె కట్టుకున్న స్వంత ఇంటి లో నుంచి నడిపి కొడుకు మల్లయ్య గెంటి వేశాడని సీనియర్ సిటిజేన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆశ్రయించింది. బుధవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆ వృద్ధురాలు ఏడుస్తూ విలేకరులతో తన గోడు వెళ్లబోసుకుంది. తనకు ముగ్గురు కొడుకులుండగా మనిషికి మూడున్నర ఎకరాల భూములను పంచి ఇచ్చానని,చిన్న కొడుకు 9 ఏండ్ల కిందనే మరణించినాడని, పెద్దకొడుకు శంకర్,నడిపి కొడుకు మల్లయ్యలు తనను పోషించడము లేదని, పైగా నడిపి కొడుకు మల్లయ్య తనను కొట్టి బలవంతంగా నా భర్త కట్టిన ఇంటి లో నుంచి వెళ్ళగొట్టాడని ,తన స్వంత ఇంటిలో నాకు నివాసం కల్పించాలని,నా ఇద్దరు కొడుకులు నన్ను పోషించేలా,వైద్య ఖర్చులు పెట్టేలా వృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను కోరింది. అనంతరం ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి తఫజుల్ హుస్సేన్‌కు సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌ను వెంట తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేసింది. దీంతో ఆ వృద్ధ తల్లి ఫిర్యాదుపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4 (1),సెక్షన్ 24ల కింద కొడుకులపై కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. సీనియర్ సిటిజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ సభ్యుడు వెల్ముల ప్రకాష్ రావు,సంరక్షణ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజలు పాల్గొన్నారు.

# కార్గో సేవలపై ఆర్టీసీ ప్రచారం

**సూర్య, జగిత్యాల అర్బన్**



టీజీ ఆర్టీసీ లాజిస్టిక్స్ కార్గో సేవలలో హోమ్ డెలవరి ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం జగిత్యాలలో ఆర్టీసీ లాజిస్టిక్స్ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మార్కెట్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. హోమ్ డెలవరీ కౌంటర్ డెలివరీ పార్సిల్లు ప్రారంభిస్తున్నామని, ఈ పార్సిల్లు బెంగళూరు, నాగపూర్ పూణే కర్ణాటక, తెలుగు రాష్ట్రాలలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలి

**సూర్య, మల్యాల**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని మండల యాదవ సంఘ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రం సాయి ఫంక్షన్ హాల్‌లో యాదవులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థిను గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు సంఘ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, బల్లం మల్లేష్ యాదవ్, సంఘ నాయకులు నాగరాజు,గొట్టి నరేష్, మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, గంగారెడ్డి శంకర్, సత్తన్న, గంగన్న, మల్లయ్య, ఎల్లయ్య, రాజయ్య, శంకర్,రాజు యాదవ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి కుటుంబానికి పి ఆర్ టి యు టీఎస్ సంఘం చేయూత

**సూర్య, గొల్లపల్లి**



పి ఆర్ టి యు టీఎస్ సంఘ క్రియాశీల సభ్యులు లొత్తునూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం) జనవరి 31 శుక్రవారం రోజున అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టీఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి బుధ వారం ఒక లక్ష రూపాయల చెక్కును పి ఆర్ టి యు టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద రావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డిలు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్,గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి

**ఎండపల్లి సూర్య**



మండలంలో ప్రమాదవశాత్తు చేద బావిలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానిక ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు మండలంలోని గుల్ల కోట గ్రామానికి చెందిన మంత్రి శీరీష రంజిత్, దంపతుల కుమారుడు మంత్రి వేదాన్స్18 నెలల బాలుడు, బుధవారం రోజున ఇంటి ప్రాంగణంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చేదబావిలో పడి మృతిచెందాడు ఈ వార్త విని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. బాలుని తండ్రి రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, కోరుట్ల టౌన్**



ఈ నెల 27న జరగబోయే మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి. ఎస్.లత బుధవారం పరిశీలించారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియని నిర్వహించేందుకు గాను తగిన ఏర్పాట్ల కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిక చేసిన 225, 226, 227, 228 నాలుగు పట్టభద్రుల పోలింగ్ స్టేషన్ లను, 142 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈమె వెంట ఆర్డీవో జివాకర్ రెడ్డి, తహసిల్దార్ కిషన్, ఆర్ఐ రాజేందర్ రావులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు రెవిన్యూ అధికారులు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు చేయగా విడతల వారీగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, రవి తదితరులు ఉన్నారు.

# రాజరాజేశ్వర స్వామి హుండీ లెక్కింపుకు హాజరైన భక్తులు

**సూర్య, రాయికల్**



ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమానికి మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన గోనె రాములు ఆధ్వర్యంలోని భక్తజన బృందం తరలి వెళ్లారు.స్వామివారి సేవా కార్యక్రమంలో భాగంగా హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆహ్వానం రాగా,భక్తులు అందరం కలిసి తరలి వెళ్లినట్లు రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు రొండ్ల రమేష్,రొండ్ల లక్ష్మి,కామణి పుష్ప, మూడపల్లి రాజేందర్,మాసపాట రాజేందర్,మాసపాట మంజుల,నక్క ప్రణీత,యెరవెల్లి గంగవ్వ,పిట్టల రాజేష్,మండల లక్ష్మి,రాసమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, కుల గణనను ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**సూర్య-కోరుట్ల**



గత ముప్పై సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు ఉద్యమిస్తున్న మాదిగల పోరాటాలు ఫలించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి కుల గణనను ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం కోరుట్లలోని టిపిఎస్ జేఏసీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను ఆమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసిందని, బిసి కల గణన సర్వే ను కూడా ఆమోదం తెలుపుడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనమని వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ అమలు చేయాలని పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన పిలుపు బాగ పనిచేసిందని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బందారి శంకర్, షాహిద్ మహ్మద్ షేక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, అధికార ప్రతినిధి చిర్ర చందు, పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ నాయకులు పోగుల శేఖర్, గణేష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 6 ఫిబ్రవరి 2025




# రేవంత్ సర్కార్‌లో బీసీవర్గాలకు అవమానాలే

**- దేశ సంపద సృష్టికి బీసీ సామాజికవర్గాలే కీలకమైనవి - మంథని కేంద్రంగా తయారైన మానిఫెస్టో దేశానికే మచ్చ**

**- ఫిబ్రవరి 04ను బీసీ వర్గాలకు చీకటి రోజుగా గుర్తించాలే - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య మంథని**



78ఏండ్ల స్వాతంత్ర్య అనంతరం దేశానికి వెన్నెముఖలాంటి బీసీ సామాజికవర్గాలకు రేవంత్ సర్కార్‌లో అవమానాలే దక్కుతున్నాయని, సీఎం రేవంత్ నిర్ణయం బీసీ వర్గాలను అపహస్యం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పిస్తామని మోసం చేయడంతో పాటు బీసీల సంఖ్యను తగ్గించి అసెంబ్లీలో ఎలాంటి చట్టబద్ధత కల్పించకుండా కులగణన నివేదిక ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గాంధీచౌక్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ఉత్పత్తి జరుగాలన్న అది బీసీ వర్గాలతోనే సాధ్యమవుతుందని, ఉత్పత్తి కులాలుగా పేరున్న బీసీ సామాజికవర్గాలే దేశ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి బీసీల పట్ల రేవంత్ సర్కార్ నిర్ణయం సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్‌ను ఎన్నికల మానిఫెస్టోలో గొప్పగా చెప్పి 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పి కులగణన చేసి కేవలం జనబా లెక్కలు చెప్పి చేతులు దులుపుకున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన జనాబా లెక్కలు 2014కంటే తక్కువ చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలు, ఎస్సీల సంఖ్యను చూపించి ఓసీల సంఖ్య పెంచి చూపించారని, ఈడబ్ల్యూసీలో ఓసీలకు సమాన హక్కులు రావడానికి రిజర్వేషన్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఆనాడు నెహ్రూ కాంగ్రెస్ పార్టీ సమయంలో తరహాలో కులాలను విడగొట్టినం, ఈ కులాలు ఒక్కటి కావు, విడిపోయి ఉన్నరు వీళ్లలో ఇక చైతన్యం రాదనే అహంకారంతోనే సీఎం నిండు అసెంబ్లీలో రిపోర్ట్‌ను ప్రవేశపెట్టి బీసీ వర్గాలను అవమానించారని అన్నారు. ముఖ్యమంత్రి చేయించిన కులగనన సర్వే పత్రాలను ఈనాడు కొన్ని ప్రాంతాల్లో బీసీ వర్గాలు చించిపడవేశాయని, బీసీల్లో చైతన్యం వచ్చిందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎప్పుడు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినా ఇటు ప్రజాస్వామ్యాన్ని అటు రాజ్యాంగాన్ని అవమానపరుస్తుందని, ఆనాడు స్వయంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చింది కూడా కాంగ్రెస పార్టీనే అని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అంటే కాంగ్రెస్ పార్టీకి నచ్చదన్నారు. ఎన్నికల మానీఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా బావించే దేశంలో మంథని కేంద్రంగా మంథని ఎమ్మెల్యే మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా తయారు చేసిన మానీఫెస్టో దేశానికి మచ్చగా మారిందని, మంథని ఎమ్మెల్యే నాయకత్వంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుండగా తాజాగా కులగణన కూడా ఖూనీ అయిందన్నారు. హడావుడిగా ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనతోనే సీఎం అసెంబ్లీలో కులాల గురించి చర్చ పెట్టి వెళ్లిపోయాడని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఎన్ని రాజ్యాం గం బుక్కులు పట్టుకుని తిరిగినా కాంగ్రెస పార్టీని ఈ సమాజం నమ్మదని, బీసీ వర్గాలను అవమా నిస్తూ అసెంబ్లీలో కులగనణ రిపోర్ట్‌ను ప్రవేశపె ట్టిన ఫిబ్రవరి 04ను చీకటి రోజుగా గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ తాహాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌గా పుల్లూరు జగదీశ్వర రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆయా మండలాల తాహాసిల్దార్‌ల బదిలీల ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌గా జగదీశ్వరరావు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెచ్ సెక్షన్‌లో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జగదీశ్వర్ రావు కాల్వ శ్రీరాంపూర్ కు బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ ఎండి వకీల్ ధర్మారం మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు తన అవసరాల నిమిత్తం నేరుగా ఆఫీసుకు వచ్చి పని చేసుకోవాలని, ఏట్టి పరిస్థితులలో దళారులను ఆశ్రయించవద్దని తెలిపారు. దళారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అవినీతికి తావు లేకుండా తాహసిల్దార్ కార్యాలయంలో విధుల నిర్వహణ జరుగుతుందన్నారు. ప్రజలు సహకరించి తమ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన రామగిరి మండల బిజెపి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కర్రు సంజీవరెడ్డి ని రామగిరి మండల బిజెపి పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. పార్టీ కార్యకర్తలతో నూతన అధ్యక్షుడు అనేక విషయాలపై చర్చించి రానున్న రోజులన్నీ బిజెపి వేనని, అన్ని మండలాల్లో, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, నాయకులు కందుల రమేష్, నాంసాని మహేష్, రాసూరి అరుణ్, మైదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టబద్ధత కల్పించిన ప్రజా ప్రభుత్వం

**సూర్య ఓదెల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్టబద్ధత కల్పిస్తూ ఎస్సి వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయడం పట్ల తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే రోజని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ,ఎంపీ వంశీకృష్ణ,ఎమ్మెల్యే విజ్జన్న ఇతర నాయకులు సమీక్ష నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసిన కులాలకు అతీతంగా, రాజకీయాలకతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి గౌడ్, జంగం కొమురయ్య, మధు, రాజు, మల్లయ్య, ఓదెలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌ల వృత్తి కత్తి మీద సాము లాంటిది

**సూర్య మంథని**



జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము లాంటి దని మంథని సింగిల్ విండో డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మంథని మంథని ప్రెస్ క్లబ్‌లో ఇటీవలే నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, కంది కృష్ణారెడ్డిలను ఆయన ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల రాజబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతకానిలకు 7 శాతం రిజర్వేషన్ అమలు పరచాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నేతకానిలకు ప్రత్యేక గ్రూపు కేటాయించి 7 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హాలో నేతకాని టీజీ కామెర ప్రకాష్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సమత సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తో కలిసి బుధవారం మీడియా సమావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ నిన్న ఎస్సీ వర్గీకరణకు శాసన మండలి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. నేతకానిలు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల నుండి 18 లక్షల వరకు ఉన్నారని, ఈ లెక్క తీసుకోకుండా పాత లెక్క ప్రకారం, రిజర్వేషన్ ఎలా అమలు పరుచుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన లెక్కలలో నేతకాని కులస్తుల సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా 1,33,072 మంది ఉన్నారని, 2.55 శాతంగా ఉందని, ఇది తప్పుల తడఖ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశం మీద రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పేగ శ్రీనివాస్, రామగుండం మహిళా అధ్యక్షురాలు కామెర పద్మ, ప్రచార కమిటీ చైర్మన్ కుమ్మరి మల్లేష్, పెద్దపల్లి జిల్లా నాయకులు మాదాసు సుధాకర్, సమత సైనిక్ దళ్ నాయకులు కుమ్మరి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీ అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల పరిధిలోని గుండారం గ్రామపంచాయతీ రాజాపూర్ గ్రామంలో గల ఏంపిపిఎస్ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం రాజాపూర్ గ్రామ వాస్తవ్యులు, నీటి పారుదల శాఖ రిటైర్డ్ ఏఈ ముకుంద రాజన్న తమ సొంత డబ్బులు 15 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ ని అందచేశారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలు కూడా ప్రైవేటు వారితో పోటీ పడాలని, వారికి ఎందులోనూ తక్కువగా ఉండకూడదని, ఈ పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన మరియు సామర్థ్యాల సాధన బాగుందని పాఠశాల అభివృద్ధిని ఆకాంక్షించి వారు టీవీ ని అందజేయడమైనదని అన్నారు. వారి సహృదయత పట్ల మండల విద్యాధికారి ఐ.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం నుండి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత ప్రజలకు ప్రభుత్వ పాఠశాల పిల్లల గురించి ఆలోచన చేసి తనకు తోచిన సహాయం చేయడం ఎంతో గొప్ప విషయం అని వారిని అభినందించారు. అనంతరం ముకుంద రాజన్న ను శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆవునూరి లలిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. రాజమౌళి, ఉపాధ్యాయురాలు బి. మమత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆటోమేషన్ కోర్సుల్లో అడ్మిషన్లకు ధరఖాస్తులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆరు నెలల వ్యవధి గల ఆఫీస్ ఆటోమేషన్ కంప్యూటర్ కోర్సుల్లో ధరఖాస్తులు చేసుకోవాలని శ్రీ చైతన్య పారామెడికల్ సైన్సెస్ వొకేషనల్ జూనియర్ కలాశాల ప్రిన్సిపల్ సొల్లూరి మల్లేషం తెలిపారు. ఫిబ్రవరి 7న ధరఖాస్తులకు ఆఖరు గడువన్నారు. పదవతరగతి పూర్తి చేసి చేసిన అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు. పోస్టల్, సింగరేణి, టిఎస్పిఎస్సి, విద్యుత్ తదితర ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో జూనియర్ అసిస్టెంటు, గ్రూప్ 3,4 ఉద్యోగాల భర్తీకి ఈ కోర్సు ఉపయోగపడుతుందని వివరించారు. పూర్తి వివరాలకు కాలేజీలో గానీ, 9440642832 నంబరులో గానీ సంప్రదించాలని కరెస్పాండెంట్ తెలిపారు.

## దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే చేయించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివార ణకు ఫాగింగ్ స్ప్రే చేయించాలని ఆర్జీ–3 జిఎం నరేంద్ర సుధాకరరావుకి పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ వినతి పత్రం అందజేశారు. పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో పన్నూర్ జోన్–1,2, టి2, సి2,శ్రీలంక క్వార్టర్స్ ఏరియాలలో దోమల బెడద తీవ్రంగా ఉండటం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. కావున దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీలో ఎస్సీ ,ఎస్టీ సబ్సిడీలు ఆమోదించాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీలో ఎస్సీ ఎస్టీ సబ్సిడీలను త్వరితగతిన ఆమోదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం ఇండస్ట్రియల్ అధికారులు, బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహిక కమిటీలోని ఎస్సీ ఎస్టీ సబ్సిడీలను త్వరితగతిన ఆమోదించాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణలో జిల్లాలోని పదివేల మంది నిరుద్యోగ యువతలను గుర్తించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోర్టల్ లో వారి వివరాలను ఏప్రిల్ మాసం లోపు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద పెండింగ్లో ఉన్న అప్లికేషన్లను వెంటనే ఆమోదం తెలపాలని అన్నారు.అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో, బ్యాంకర్ల తో సమావేశం నిర్వహించి (కెసిసి) కిసాన్ క్రెడిట్ కార్డులో పాలిచ్చే గేదలు కలిగి ఉన్న రైతులకు ప్రతి వెటర్నరీ డాక్టర్ 250 మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎంఈజీపిలో ఒక్కొక్క వెటర్నరి డాక్టర్ ఒక డైరీ యూనిట్ ప్రపోజల్ పంపించాలని, పశువుల పాకల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శ్రీనిధి పథకం కింద పాడి గేదెలు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపాలని, రైతులకు వీటిపై అవగాహన కల్పించి ప్రతిపాదనలు వేటర్నరీ డాక్టర్ వద్దకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇన్చార్జి ఏడి ఇండస్ట్రీస్ కీర్తి కాంత్, ఎల్ డి ఎం వెంకటేష్, జోనల్ మేనేజర్ టీజీ ఐఐ సి పద్మజ, సంబంధిత శాఖల అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ పేట్‌లో.. చెక్ డ్యాముల నిర్మాణాల కోసం సర్వే..

- సింగరేణి అధికారుల సూచనతో ఇరిగేషన్ అధికారుల సర్వే
- వాగులపై చెక్ డ్యామ్ నిర్మాణాల ప్రతిపాదిత స్థలాల గుర్తింపు
- అంచనా వ్యయాల రూపకల్పన - త్వరలోనే సింగరేణి యాజమాన్యం కు ఇరిగేషన్ అధికారుల నివేదిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో గల రెండు వాగులపై నాలుగు చెక్ డ్యాముల నిర్మాణాలకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. ఇటీవల సింగరేణి ఆర్జీ -2 జీఎం బండి వెంకటయ్యకు సింగరేణి ప్రభావిత గ్రామమైన పెంచికల్ పేట్ వాగుల పై చెక్ డ్యాములు నిర్మించి రైతులకు సాగునీటి ఇక్కట్లు దూరం చేయాలని పల్లె నారాయణ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో సానుకూలంగా స్పందించి చెక్ డ్యాముల నిర్మాణాలపై సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే ఇరిగేషన్ అధికారులు పెంచికల్ పేట్ లో గల యాపల వాగు పై రెండు చోట్ల, మద్దుల వాగుపై మరో రెండు చోట్ల చెక్ డ్యాముల నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదిత స్థలాలను గుర్తించారు. అలాగే వీటి నిర్మాణాలకు సంబంధించిన అంచనా వ్యయాలను రూపొందించే సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు నివేదికను సింగరేణి అధికారులకు సమర్పించనున్నారు. ఆ తదుపరి నిధులు మంజూరు కోసం సింగరేణి ఆర్.జీ -2 యాజమాన్యం సింగరేణి సంస్థ యాజమాన్యానికి నివేదిక సమర్పించనుంది. సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామంతో పాటు పునరావాస కాలానీల ఏర్పాటుయైన గ్రామంగా గుర్తింపు కలిగివుంది. ఈ పరిణామాల నేపథ్యంలో నూటికి నూరు శాతం సింగరేణి సంస్థ పెంచికల్ పేట్ గ్రామంలో గల వాగులపై చెక్ డ్యాంల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసే అవకాశాలు కలవు. సింగరేణి ప్రభావిత గ్రామ రైతులకు సాగు నీటి కష్టాలు తొలగించే విధంగా కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి ఆ గ్రామ రైతుల పక్షాన వాగుల పై చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేసిన పల్లె నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సర్వే కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ జక్కా ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్ స్పెక్టర్ చిప్ప సదానందం, లష్కర్లు నారాయణ, రాజేందర్, రైతులు పల్లె నారాయణ, సిరివెన రాజు, డబ్బేట లింగయ్య, కొలిపాక పోచాలు, నూనే నర్సింగంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న ఆలయంలో వివిధ రకాల వస్తువుల విక్రయంకై టెండర్లు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వివిధ రకాల వస్తువుల విక్రయం కోసం ఈ నెల 8న టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో భాగంగా ఆలయంలో పూజ సామాగ్రి తో పాటు వివిధ రకాల వస్తువుల విక్రయం కోసం వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి వేలంపాటలు నిర్వహించబడతాయని ఆలయం వద్ద సంవత్సర కాలం పాటు కొబ్బరికాయలు,పూజ సామాగ్రి విక్రయించడానికి ధరావత్10 వేలు చెల్లించాలని, దీనికి కాల పరిమితి ఫిబ్రవరి 24 నుండి వచ్చే సంవత్సరం జనవరి 31 వరకు ఉంటుందని, లడ్డు పులిహోర విక్రయించడానికి ధరావత్ 2 వేలు, కొబ్బరికాయలు ప్రోగు చేసుకోవడానికి రూపాయలు 1వేయి, తరనీలాలు ప్రోగు చేసుకొని హక్కు కోసం రూపాయలు ధరావత్తు 1000 చెల్లించాలని, అలాగే బెల్లం విక్రయించడానికి ధరావత్తు 2000 చెల్లించాలని దీని కాల పరిమితి ఫిబ్రవరి 25 నుండి మార్చి 1 వరకు ఉంటుందని ఆయన తెలిపారు.ఇట్టి వేలం పాటలో పాల్గొనేవారు వేలంపాట దక్కించుకుంటే 50 శాతం వెంటనే డిడి రూపంలో చెల్లించాల్సి ఉంటుందని ఆలయ ఈ.ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ, ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను కాల రాస్తుంది

**- తోట ఆగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం రానున్న పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని భారత రాష్ట్ర సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కుల గణన తప్పుల తడకగా ఉన్నదని స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలే విమర్శిస్తున్నారని అన్నారు.గతంలో సకలజనుల సర్వేలో పాల్గొనవద్దని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ప్రస్తుతం కుల గణనను ఎందుకు చేశారో చెప్పాలన్నారు.చేసిన సర్వేలో తప్పులు దొర్లాయని ఉన్న జనాభా కంటే బీసీలను తక్కువగా చూపించి వారి హక్కులను కాలరాస్తూ ఓసీల ఆధిపత్యాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.సమగ్ర సర్వే చేయించి బీసీలకు న్యాయం చేయాలని కామారెడ్డిలో ప్రకటించిన విధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని,ఎస్సీ రిజర్వేషన్ అమలు చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారికి రావాల్సిన వాటాను వారికి దక్కేలా చూడాలని తోట ఆగయ్య డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, తంగళ్ళపల్లి అధ్యక్షుడు గజబింకార్ రాజన్న,కుంభాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి తాసిల్దార్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వినతి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వీర్నపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, భూమి లేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూమి ఇవ్వాలని వీర్నపల్లి మండలం తాసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు అమరవీని మహేష్, వీర్నపల్లి మండల అధ్యక్షుడు పరమల్ల మల్లేశం యాదవ్, మండల యూత్ అధ్యక్షులు దయ్యాల అంజి,ఉపాధ్యక్షులు సీర్ల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి మల్లేశం, కార్యదర్శి మాడుగుల చిన్న లింబాద్రి, భూత శ్రీకాంత్, కోశాధికారి మెరుగు మహేష్, కార్యవర్గ సభ్యులు దేశరాజు సత్తయ్య, తిరుపతి, బండారి మహేష్, గొడుగు సంజీవ్, కావేరి సతీష్, సుతారి, దేవరాజు, సాట్ల దేవరాజు,బోనాల పెద్ద ఎల్లం, బోడ ప్రవీణ్, భూత హరీష్, బోడ వెంకటి, చెట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై పిర్యాదు

**సూర్య కోనరావుపేట**



తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్)పై కోనరావుపేట మండల రెడ్డి సంఘం సభ్యులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాజకీయాల కోసం తీన్మార్ మల్లన్న రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోసారి రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు కస్తూరి భగవంతు రెడ్డి, మేకల ప్రభాకర్ రెడ్డి, కస్తూరి మధుకర్ రెడ్డి, రాస రవీందర్ రెడ్డి, కస్తూరి తిరుపతిరెడ్డి, దశరథ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న 143 మహాసభను జయప్రదం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఈ నెల తొమ్మిదిన వేములవాడలో జరిగే టీయూడబ్ల్యూజే 143 మహాసభలను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను బుధవారం సిరిసిల్లలో ఆవిష్కరించారు.సిరిసిల్లలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టియుడబ్ల్యూజే 143 సంబంధించి ఈ నెల 9న వేములవాడలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ముదిరించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకులు లాయక్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా మహాసభలు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి జర్నలిస్ట్ మహాసభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర బీడీ వర్కర్ ఫెడరేషన్ కమిటీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములు ఎన్నిక పట్ల హర్షం

**సూర్య-కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములును ఏకగ్రీవంగా రాష్ట్ర ప్రతినిధులు రెండవసారి ఎంపిక పట్ల బీడీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.గత నెల 30, 31 న తెలంగాణ రాష్ట్ర వడియో వర్కర్స్ ఫెడరేషన్ రెండవ మహాసభలు కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరిగిన సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన కార్మిక సంఘ నేత సుతారి రాములు ను రెండవసారి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో బీడీ కార్మికులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు యమ్ డి మౌలానా, రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కేవీ అనసూయ, శాంత, కూన గోదావరి, కార్యదర్శులు గాబత్తిని సదానందం గౌడ్, ఎస్ భానుచం దర్, లక్ష్మణ్ కోశాధికారిగా ఎండి ముక్రం, 15 మందిని కార్యవర్గ సభ్యు లుగా కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్, నిజామాబాద్, ఉమ్మడి జిల్లాల నుండి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

## ఎల్ఓసి మంజూరు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన బి సుజాత అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో బాధపడుతుంది. మెరుగైన వైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడం తో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.1397/CMRF-LOC/2025, Dated:05-02-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:05-02-2025

@@@

శ్రీనివాస్ ను ఆశ్రయించగా తక్షణమే స్పందించి ఆమెకు అత్యవసర చికిత్స కోసం నిమ్స్ వైద్యులతో మాట్లాడి, రూ 2.50 లక్షలు ఎల్వోసీ మంజూరు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వెంటనే స్పందించి ఎల్ఓసి అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ నివేదికను శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆమోదించిన నేపథ్యంలో బుధవారం పట్టణం లోని ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు ఆ పార్టీ శ్రేణులు, దళిత సంఘాల నాయకులు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు రావడం హర్షనీయమని, ఎస్సీల్లో వెనుకబడిన వర్గాల వారికి సమన్యాయం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్నటువంటి



నిర్ణయాన్ని దళిత సామాజిక వర్గం ఎన్నటికీ మరచిపోదని అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దశాబ్దాలుగా వర్గీకరణ కోసం ఎస్సీ లోని వెనుకబడిన వర్గాలను మోసం చేస్తూ వచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఎస్సీ సామాజిక వర్గం ఉండాలని వారు పిలుపుని చ్చారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, నాయకులు దీటి బాలరాజు, పాతపల్లి ఎల్లయ్య, ఎండి.ముస్తఫా, గట్ల రమేష్, నాయిని ఓదెలు యాదవ్, కొప్పుల శంకర్, ఇంజపురి పులేందర్, దొంత శ్రీనివాస్, బాలరాజు, సంజీవ్, పెద్దెల్లి ప్రకాష్, టి.యుగంధర్, సింహాచలం, సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కొటం సతీష్, దాసరి విజయ్, నజీముద్దీన్, అల్లి శంకర్, చింతల రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, దుర్గ ప్రసాద్, ఫజల్ బేగ్, గుమ్మడి రవి, కనుకుంట్ల అశోక్, కల్వల రంజిత్, మారుపాక శంకర్, దొంతుల కిరణ్, కొమురయ్య, బండి రాము, శాంతి, తూమ్ పద్మ, సన్నీ, బాబుమియ, పవన్, పంజా శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, గుండేటి శంకర్, నాగరాజు, దశరథం గౌడ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, అనిల్‌తో పాటు దళిత సంఘాల నాయకులు బొంకూరి మధు, మైస రాజేష్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి తహసీల్దార్‌గా డి రాజయ్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి తహసీల్దార్‌గా డి రాజయ్య బుధవారం విధుల్లో చేరారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ నిర్వ హించిన బదిలీల్లో భాగంగా పెద్దపల్లిలో తహసీల్దార్‌గా



విధులు నిర్వహించిన రాజ్ కుమార్‌ను మంథనికి బదిలీ చేయగా అక్కడ విధులు నిర్వహిస్తున్న రాజయ్యను పెద్దపల్లికి బదిలీ చేసారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ తహసీల్దార్‌లు విజేందర్, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ రాజి రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాకేత్, ఆర్ ఐలు రాజిరెడ్డి, భానుతో పాటు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన రెవెన్యూ ఉద్యోగులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌గా పుల్లూరు జగదీశ్వర్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తాహసి ల్దార్ కార్యాలయంలో



విధులు నిర్వహిస్తున్న తోటి ఉద్యోగులు డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్ ఆధ్వర్యంలో బొకే అందించి స్వాగతం పలికి శాలువాతో సన్మాని చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఆర్ ఐలు బండ రాజేందర్, నిహారిక, సీనియర్ అసిస్టెంట్ ఎండి అజీమ్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్, రాజు, అన్వర్ ,శైలజ రికార్డ్ అసిస్టెంట్లు శ్రీను, వెంక టేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వెయ్యి గొంతుల సభకు దండుగా తరలి వెళ్దాం

**- గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఏర్పాటుచేసిన లక్ష డప్పుల వెయ్యి గొంతుల సభకు దండుగా తరలి వెళ్దామని కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం ఎమ్మా ర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్దెంకి రాజేందర్, ఉపాధ్యక్షులు కలువల రవికుమార్‌లు పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు బుధ వారం శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. గత కొన్ని ఏళ్లుగా పోరాటం చేస్తున్న కళ నెరవేరే సమయం ఆసన్నమైందని ఆ సభకు దళిత జాతి బిడ్డలు అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్దెంకి రాజేందర్, ఉపాధ్యక్షులు కల్వల రవికుమార్,మాజీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోటుకు రవీందర్, ఈ కార్యక్రమం లో కుల పెద్దమనుషులు మంతెన రాజయ్య, శనిగరపు జక్కులు, చెంచేలా రాజేశం, కాంపెల్లి శ్రీకాంత్, పవన్, కవ్వంపల్లి శ్రీకాంత్, మల్లేష్,కవ్వంపెల్లి రాజయ్య, నితిన్, రంజిత్, సురేష్, దొడ్డ మహేందర్, రాజు తదితరులతో పాటు వంద మంది పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో మన్ననలు పొందాను

**- బదిలీపై వెళ్తున్న తాహసిల్దార్ ఎండి వకీల్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజల, అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా అధికారుల వద్ద మన్ననలు పొందానని కాల్వ శ్రీరాంపూర్ బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ ఎండి వకీల్ అన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా, మధ్య దళారీల ప్రమేయం లేకుండా, రెవెన్యూ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్లు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి శభాష్ వకీల్ అంటూ అధికారులతో ప్రశంసలు అందుకున్నారు. మండలంలోని అధికారులతో కలివిడిగా మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై గౌరవప్రదంగా మెదులుతూ, తోటి కార్యాలయంలో పెద్దన్నగా పిలవబడి బదిలీలో వెళ్తున్న తాహసిల్దార్ ఎండి వకీల్‌ను పలు వురు అభినందిస్తున్నారు. జిల్లాలోని ధర్మారం తహసిల్దార్‌గా బదిలీపై వెళు _న్న ఎండి వకీల్ కాల్వ శ్రీరాంపూర్‌లో గత సెప్టెంబర్ 18 నుండి విధులు నిర్వహించారు.

## ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**- సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్**

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉత్పత్తి తో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. బెల్లంపల్లి ఏరియాలో జీఎం సేఫ్టీ (కార్పొరేట్) చింతల



శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేరుకున్న ఆయనను ఏరియా అధికారులు సన్మానించి మొక్కను బహూకరించారు. అనంతరం ఖైరిగూర ఉపరితల గనికి చేరు కున్నారు. ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో అధికారులు సన్మానించారు. ప్రాజెక్ట్ ఉత్పత్తి వివరాలను బెల్లంపల్లి ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆయనకు వివరించారు. ఉపరితల గనిలోకి చేరుకుని రక్షణ చర్యలను చూశారు.ఆఫ్ లోడింగ్,సింగరేణి పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. అంతర్గత దంపులు, బొగ్గు బెంచ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కందుల రఘు కుమార్, ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరన్న, ఎస్టేట్ ఆఫీసర్ వరోకోలా సాగర్, మేనేజర్ జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కులస్తులకు తీన్మార్ మల్లన్న బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- ఇల్లంతకుంట స్టేషన్ లో ఫిర్యాదు**

**సూర్య ఇల్లంతకుంట**

రెడ్డి కులస్తులపై తీన్మార్ మల్లయ్య ఏ చింతపండు నవీన్ వెంటనే బేషరత్‌గా క్షమాపణలు చెప్పాలని రెడ్డి సంఘం అధ్యక్షులు భూంపల్లి



రాఘవరెడ్డి డిమాండ్ చేశా రు. మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో రెడ్డి సంఘం సభ్యులు బుధవారం ఫిర్యాదు చేశారు. తీన్మార్ మల్లయ్య రెడ్డి కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, వడ్డిక అనిల్ రెడ్డి, కరివేదా కరుణాకర్ రెడ్డి, అన్నాడి నరేందర్ రెడ్డి, భూంపల్లి రవీందర్ రెడ్డి, కోరెం నారాయణరెడ్డి, భూంపల్లి సాంబ రెడ్డి, బిరెడ్డి సురేందర్ రెడ్డి, నారెడ్డి మహేందర్ రెడ్డి, తూముకుంట తిరుపతిరెడ్డి, చెరుకు మల్లారెడ్డి, పారిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి, పాశం రవీందర్ రెడ్డి, కట్ట నరసింహా రెడ్డి పలు గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్వశక్తితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్**

**సూర్య మంథని**



మహిళలు స్వశక్తితో ఉపాధి అవకా శాలు అందు కొని ఆర్థికంగా ఎదగా లని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. బుధ వారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఉషా ఇంట ర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లోఉండి ఉపాధి పొందు తూ అనేకులకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే ఆర్థిక పరిపుష్టి సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం.ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు గా ఎదగాలని ఆయన కోరారు. తొమ్మిది రోజుల పాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహి ళలకు ధ్రువీకరణ పత్రంతో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్ చాపర్తి రవీందర్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు కవిత తో పాటు అందె రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టం పేట ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న బండి మధునయ్య ఇటీ



వల విషపురుగు కాటుతో మృతి చెందారు. కాగా శ్రీరాంపూర్ మండలం లోని ఉపాధ్యాయులు, గతంలో యుపిఎస్ కిష్టంపేట లో పనిచేసిన, పని చేస్తున్న ఉపాధ్యాయులు, వివిధ ప్రాంతాలలోని ఉపాధ్యాయుల తో పాటు మండల విద్యాధికారి సిరిమల మహేష్, ఎం ఎం ఓ లు, జిహెచ్ఎంలు తలో కొంత పోగుచేసి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించి రూ.35,600 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల మహేష్, కృష్ణంపేట్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాలలకు అన్యాయం జరిగితే సహించం

**సూర్య మంథని**

మాలలకు అన్యాయం జరిగితే సహించమని జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గ నాయకులు ప్రభుత్వంపై బుధవారం అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ వెలువరించిన తీర్పు ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుల సర్వే ప్రకారం కాకుండా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడం సమంజసం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం



మాలలకు వర్గీకరణలో సరైన రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మాల మహానాడు గౌరవ అధ్యక్షుడు రాజలింగు, మండల ఉపాధ్యక్షుడు బండారి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి - మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఒ పి. సేవలు, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్ కలెక్టర్ పరిశీలిం చారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు. సైకాల జీకి సంబంధించిన వార్డును, పిడియాట్రిక్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, గర్భిణీలకు సంబంధించి ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు, నార్మల్



డెలివరీకి సంబంధించి ట్రీట్ మెంట్ ఎలా ఇస్తున్నారని అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. అదే విధంగా పేషెంట్లకు సరఫరా చేసే ఆహారాన్ని నాణ్యమైనది అందిస్తున్నారా లేదా అని పరిశీలిం చారు. పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల చికిత్సలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసీని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ ను పరిశీలించి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ప్లాట్ఫామ్ నిర్మాణం మంజూరు చేసి పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల %=ఙూ% మధుసుధన్, డా. ఏ. సుమన్ రావు, ఇన్-ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ యాకుబ్ పాషా, డిప్యూటీ రేసిడేంట్ మెడికల్ ఆఫీసర్, %జూూ =మీూ% లు, వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మినోళ్లనే మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## - సింగరేణి కార్మిక పిల్లల గురించి ఆలోచన చేయాలే - కారుణ్య నియామకాలు చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌దే

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

ఎన్నికల్లో గెలుపొందేందుకు అనేక మాటలు ఇస్తే ఆ మాటలు నమ్మి ఓట్లేసి గెలిపిపించినోళ్లను ఒక్క క్షణం ఆలోచించించకుండా సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మారుపేర్లతో ఉన్న సింగరేణి కార్మికుల పిల్లలు న్యాయం కోసం గోలేటి నుంచి కొత్తగూడెం వరకు చేపట్టిన పాదయాత్ర మంథనికి చేరుకోగా స్థానిక అంబే ద్కర్ చౌరస్తాలో వారికి స్వాగతం పలికి సంపూ ర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు చూస్తునా న్నయని, గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి సంస్థను మోసం చేసి దగా చేసింద న్నారు. సంస్థలో ఎవరో క్లర్క్ చేసిన తప్పుకు సింగరేణి కార్మికుల పిల్లలు భరించడం అన్యా యమని ఆయన అన్నారు. భూపాలపల్లి జిల్లా



కేంద్రంలో జరిగిన సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేవలం విజిలెన్స్ డిపార్డ్‌మెంట్‌లో చిన్న సవరణలు చేస్తే సమస్య పరిష్కారం అవుతుం దని, సింగరేణి కార్మికుల పిల్లల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కారుణ్య నియామకాలను తొలగిస్తే,కేసీఆర్ ప్రభుత్వం పునరుద్దరించిందని, అనేక సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. అయితే ఒకటి రెండు సమస్యలుమిగిలిపోయాయని, వాటిని కాంగ్రెస్ సర్కార్ పరిష్కరిస్తుందని నమ్మి అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత సీఏం రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. అయితే కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేయాల్సిన ఎర్రజెండా పార్టీలు ఈ విషయంపై నోరు మెదపక పోవడం బాధాకరమన్నారు. ఆకలి ఉన్నోళ్ల పక్షాన పోరాటం చేసే సీపీఐ, సింగరేణిలో గుర్తింపు పొందిన ఏఐటీయూసీలు కార్మికుల పిల్లల పక్షాన ఉండాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పై నిలదీయాలని ఆయన అన్నారు. అలాగే సింగరేణి సీఎండీ సైతం ఆకలి తెలిసిన బిడ్డగా కార్మికుల పిల్లల గురించి ఆలోచన చేయాలని, వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మికుల పిల్లలు చేస్తున్న పోరాటానికి తాను అండగా ఉంటానని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

# నక్సలైట్లను ఎదురించి సిద్దాంతంకోసం పనిచేసిన కాషాయవాదులు

## -జిల్లాలో పునర్వైభవస్థితిని సాధిస్తాం. -బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బిజెపిలో పనిచేస్తే చంపుతామని నక్సలైట్లు కొట్టిన దెబ్బలు తట్టుకొని కూడా సిద్ధాంతమే ఊపిరిగా పనిచేసిన కార్యకర్తల త్యాగఫలితమే ఈనాటి అత్యున్నతస్థితికి కారణమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం కర్రె సంజీవరెడ్డి తొలిసారి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, 30యేళ్ళుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి జిల్లా అధ్యక్షుడిగా సంజీవరెడ్డి బాధ్యతలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. జాతీయపార్టీ బాధ్యతలు మోయడం సామాన్యమైన విషయం కాదని, సమర్థవంతంగా పనిచేసి కార్యకర్తలకు, ప్రజలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉంటుందని గుజ్జుల మార్గదర్శనం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఆయన, ప్రతీ కార్యకర్త ప్రజాప్రతినిధిగా గెలిచి ప్రజలకు, దేశానికి సేవ చేయాలని



పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా బిజెపిని కోరుకుంటున్నారని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కార్యకర్త వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నివేళలా కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ ఎదుగుదలకు పాటు పడాలని గుజ్జుల కోరారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించిన పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానని, జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో కమలం జెండాను ఎగురవేసేలా ప్రణాళికలు చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ, పట్టాబద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమయ్యిందని, జిల్లాలో పెద్దమొత్తంలో మెజారిటీ తీసుకువస్తామని సంజీవరెడ్డి పేర్కొన్నారు. త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి సమావేశం జరపనున్నట్లు ఆయన వివరించారు. వర్గపోరును ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, అందరిని కలుపుకొని పార్టీని గెలుపు తీరాలని చేర్చుతానని, పార్టీ లైన్ దాటే వారిపై చర్యలు తప్పవని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేడారం మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, రామగుండం నియోజవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, సీనియర్ నాయకులు మేరుగు హన్మంతుగౌడ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, కోమల్ల వాసు, అక్కెపల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగ చక్రధరరెడ్డి, ఆడెపు స్వతంత్రకుమార్, మంథని క్రిష్ణ, మౌటం నర్సింగం, శాతరాజు రమేష్, ఎండి ఫహీం, మొలుగూరి రాజవీరు, ముస్త్యాల సంతోష్, రెడపాక క్రిష్ణ, అమరగాని ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల ఈవీఎంల స్టోర్ రూమ్ తనిఖీ.

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడా న్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెల తనిఖీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ రోజు ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, ఎలక్షన్ సూపర్డెంట్ హాకీం, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో దినసరి కూలీ మృతి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో గుండె పోటుతో యువకుడు గడ్డం శ్రీనివాస్ 36 సం లు బుధ వారం మృతి చెందాడు.స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ట్రాక్టరు లేబర్ పనికి వెళ్ళాడు ఛాతీలో నొప్పి రావడంతో వీర్నపల్లి రాజు అర్ఎంపి దగ్గర వెళ్ళగా అక్కడ నుంచి సిరిసిల్ల వాసవి హాస్పిటల్ బైక్ పై వెళ్ళాడు. నొప్పి ఎక్కువ కావడంతో కరీంనగర్ లోని ఓ ప్రవేట్ హాస్పటల్ కూ తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందాడని తెలిపారు. ప్రతి రోజు దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు రెక్కడితే డొక్కడాని కుటుంబం విరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భార్య శిరీష కోరారు.

# అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శం

## - 26వ వార్డుకు రెండుసార్లు అవార్డు

**సూర్య, హుజురాబాద్**



వార్డులోని అన్ని ప్రాంతాలకు పారిశుద్ధ్యం, హరితహారం, మురుగు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలు కల్పించి హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 26వ వార్డు రెండుసార్లు ఉత్తమ వార్డుగా ఎంపికై రికార్డు సృష్టించింది. పట్టణంలోని ప్రముఖ వాణిజ్య, వ్యాపార ప్రాంతంలో ఉండే ఈ వార్డు నిత్య%శీ% వందలాదిమంది ప్రజలు, వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అలాంటి ప్రాంతంలో వార్డులోని అన్ని ప్రాంతాలకు నీటి సౌకర్యం, విద్యుత్ దీపాల సౌకర్యం, మిషన్ భగీరథ నీరు, ప్రతి వార్డు ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న ముందుగా నేను ఉన్నానంటే సభ్యురాలు కేశిరెడ్డి లావణ్య ముందుంటుంది. పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని అందరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తే ముందుకు సాగుతుండడంతో ఆమె ఇప్పటికి మూడుసార్లు కౌన్సిలర్ గా విజయం సాధించింది. కాగా 26వ వార్డు రెండవసారి ఉత్తమ వార్డుగా అవార్డు రావడంతో వార్డ్ సభ్యులు, నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆమెను అవార్డుతో అభినందించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లా డుతూ ప్రజలందరి సహకారంతో, అధికారుల సహకారంతో తాను ప్రజ లకు సేవలు అందిస్తున్నానని, ఈ విధానాన్నే తిరిగి కొనసాగిస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలైన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు సొంత ఖర్చులతో వార్డు ప్రజలకు చెత్తబుట్ట అందజేసినట్లు ఆమె తెలిపారు. వార్డులోని ప్రతి రోడ్డును సీసీ గా మార్చడం జరిగిందని అన్నారు. ఉదయం లేవగానే వార్డులో తిరుగుతూ మున్సిపల్ సిబ్బంది సహాయంతో పారిశుధ్యం పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో తన వార్డు లో రెండుసార్లు ఉత్తమ వార్డు గా ఎంపికైందని, తనను అభినందించిన వారందరికి కృతజ్ఞతలు ఆమె తెలిపారు.

# ఎస్ ఐ శ్వేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కొక్కుల శ్వేత మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాద వివరా లను అడిగి తెలుసుక న్నారు.కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటా మని,ప్రభుత్వంతో మాట్లాడి ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఈ సందర్బంగా భరోసా ఇచ్చారు. తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కొలకాని రాజు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్య, వైద్య, వ్యవసాయ, రక్షణ, వృత్తి నైపుణ్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేసి నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు, వ్యాపారవర్గాలకు,



ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు మేలు చేసే విధంగా , రాయితీ ఇచ్చిందని ప్రశంసించారు , ఇది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కి అన్యాయం జరిగిందని, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని కేంద్ర బడ్జెట్ పై అవాకులు చవాకులు మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోరే రవీందర్, రాజేష్ ఠాకూర్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్ల నగేష్, యాంసాని సమ్మయ్య,బల్సుకురి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, గన్రెపల్లి నిరూపారాణి, ఎనమనగండ్ల రామస్వామి, ఉడుగుల రవికుమార్, శ్రీవర్తి అఖిల్, శ్రీవర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, కన్నెబోయిన బద్రయ్య, కేశ స్వరూప, మైస లక్ష్మీ, పసూనుటి శివ, ఓజ్జా శరత్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ అభియాన్ పై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**



భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరి ంచుకొని టీబి ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు టీబి ఫ్రీ గ్రామపం చాయతీ కాన్సెప్ట్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ పుల్లయ్య ,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ స్టేట్ లీడ్ పురుషోత్తం, డిస్ట్రిక్ట్ లీడ్ ప్రభాకర్, ఎస్ టి ఎస్, ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అందరూ ఈ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఇల్లందకుంట మండలం లోని అన్ని గ్రామాలను టీబి ఫ్రీ గ్రామాలుగా మార్చడానికి అందరి సహాయ సహకారాలు ఎంతైనా అవసరం ఉందని చెప్పారు. ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాను టీబి రహిత జిల్లాగా చేయడానికి జిల్లా క్షయ నివారణ విభాగం, జనరల్ హెల్త్ స్టాఫ్ తో కలిసి కొత్త కేసులను గుర్తించేందుకు ఉన్న కేసులను సక్రమంగా మందులు వాడి ట్రీట్మెంట్ సక్సెస్ రేట్ పెంచేందుకు పిఆర్ఐ ఇన్స్టిట్యూషన్స్ తో కలిసి గ్రామాలలో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇదే విధంగా ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి వారి ద్వారా టీబి ఫ్రీ పంచాయతీలుగా చేయడానికి కృషి చేస్తామని ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ప్రతినిధి ప్రభాకర్ తెలియజేశారు.



## చొప్పదండి ప్యాక్స్ ను సందర్శించిన ఒరిస్సా బృందం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఒడిశా రాష్ట్ర కో ఆపరేషన్ డిపార్ట్మెంట్ నుండి అడిషనల్ ఆర్ సి ఎస్ సంతోష్ కుమార్ సాహు, వారి 20 మంది సభ్యులు గల బృందం సందర్శించి ంది.సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఒడిశా బృందం సంఘం పనితీరును, రైతాంగానికి అందు తున్న సేవల గురించి, సంఘం దేశంలోనే అత్యున్నత సంఘంగా పేరు తెచ్చుకోవడం వంటి విషయాలపై ఆరా తీశారు. సంఘం సాధించిన అభివృద్ధిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పీడీసీ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, పీడీసీ ఇంచార్జి విష్ణు వర్ధన్ రెడ్డి, కో-ఆప్ ఇంటర్న్ అభినవ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ సగర సంఘం అధ్యక్షుడిగా వాసు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ సగర సంఘం హుజురాబాద్ అధ్యక్షుడిగా ఎంజాల వాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రాసమల్ల రఘువీర్, కోశాధికారిగా అనిశెట్టి సతీష్, కార్య వర్గ సభ్యులుగా చింత ప్రభాకర్, నలుబాల శంకరయ్య, కొల్లూరి సాంబయ్య, అనిశెట్టి పరమేశ్వర్, శాతిరి కుమారస్వామి తదితరులు ఎన్నికయ్యారు. కాగా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ అభినందించారు.

## మంత్రులకు ఘన సన్మానం

**సూర్య, జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కులగణన చేపట్టి విజయవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ 30 సంవత్సరాల దళితుల కల నెరవేరుస్తూ సుప్రీంకోర్టు తీర్పు నెరవేరుస్తూ ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన తెలంగాణ మంత్రి మండలికి ధన్యవాదాలు తెలుపుతున్నాము కులగణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి బీసీల జనాభా ప్రకారము వారికి రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సందర్భంగా కులగణన కోసం ఎంతగానో కృషిచేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘన సన్మానం చేసాము కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. దొంత రమేష్ . జిల్లెల్ల తిరుపతి రెడ్డి .తడక శ్రీకాంత్ .బొంగోని వీరన్న . పంజాల అజయ్ తదితరులు పాల్గొన్నారు

## పేద,మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్

**- బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్**

**సూర్య, చొప్పదండి**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతి రైతు సంక్షేమానికి పెద్దపీటవేసేలా ఉందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు.బుధవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని సామాజిక వర్గాలకు అనుకూలంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మాజీ ఎంపిటిసి తోట కోటేష్, బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, ఊకంటి నరసింహారెడ్డి,బత్తిని ప్రశాంత్,శివశంకర్,కొత్తూరు భూమయ్య,తాటికొండ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఎడ్ల సురేష్, ముద్దం చందు, విటల్, రమేష్,వెంకటరమణ, దయ్యాల శేఖర్, జిట్ట కుమార్, చల్ల అనుష్,గుర్రం సమరసింహారెడ్డి,రాజిరెడ్డి, గంగారం,రాజేందర్, గంగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్ కు అభినందన

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఇటీవల మండల సైన్స్ పోటీలో టాపర్ గా నిలిచిన యశ్వంత్ రెడ్డి ని బుధవారం పలువురు అభినందించారు. పెద్ద పాపాయ్యపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు యశ్వంత్ రెడ్డి, టీచర్ పద్మశ్రీ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ, సుగుణ, ఆవుల పద్మశ్రీ, బేతి తిరుపతి రెడ్డి, మందుల వెంకట రమణారెడ్డి, మావిడాల సతీష్ కుమార్, ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, మంద రమేష్ బాబు, దూడ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ టి పి టి ఎఫ్ మండల పట్టణ కమిటీ అధ్యక్షునిగా పెద్దపల్లి హరికృష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ మండలం పట్టణ కమిటీ టిపిటిఎఫ్ ఎన్నికలలో టౌన్ మండల అధ్యక్షుడిగా పెద్దపల్లి హరికృష్ణ గారు, ప్రధాన కార్యదర్శిగా వేములవాడ విజయ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఇనుకొండ సూర్యనారాయణ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా చంద్రకళ,కార్యదర్శిగా పసం శివాజీ, జిల్లా కౌన్సిలర్ గా కాసపాక రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికలలో ఎన్నికల అధికారులుగా జిల్లా అధ్యక్షులు జంకె రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్యలు, ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన కార్యదర్శి ర్యాగల్ల చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ కోట రామస్వామి, జిల్లా కార్యదర్శి నాగుల శ్రీనివాస్, సీనియర్ రాష్ట్ర నాయకులు కొలుగూరి కిషన్ రావు, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు, ఎన్.బాలయ్య తదితరులు పాల్గొన్నారు. వీరి ఎన్నిక పట్ల పలువురు టి పి టి ఎఫ్ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## రాగంపేట్ స్కూల్లో టీచ్ ఫర్ చేంజ్ ప్రోగ్రాం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని ప్రాథమిక పాఠశాల రాగంపేటలో టీచ్ ఫర్ చేంజ్ ప్రోగ్రాం (బెస్ట్ టీచర్ పెర్ఫార్మన్స్ స్టూడెంట్స్ ఇన్ లీటరసి లైట్ ఫెస్టివల్) నిర్వహించారు.ఇందులో భాగంగా మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ జిల్లా స్థాయిలో బహుమతులు పొందిన 3,4,5తరగతుల విద్యా ర్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ప్రోగ్రాంలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పోటీ తత్వం అలవాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుద్ర రవీందర్, టీచ్ ఫర్ చేంజ్ బాధ్యులు సాయన్న, ఉపాధ్యాయులు శంకరయ్య, విజయలక్ష్మి, కనకయ్య, శశికల పాల్గొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను మండల విద్యాధికారి అభినంచారు.

## రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ముందుకు వెళ్లాలి

**- గడప కోటేష్ కుమార్ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి**

**.సూర్య కొత్తపల్లి**



బీసీలు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ తెలిపారు. కరీంనగర్ నగరంలోని మంకమ్మ తోట లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బీసీలు భవిష్యత్తులో అన్ని రాజకీయ పదవులలో ముందు ఉండి పని చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీలను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్, రాష్ట్ర నాయకులు బుర్ర కుమార్ గౌడ్, ఐల ప్రసన్న , జంగోని స్వరూప ఆధ్వర్యంలో నూతన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీని నియమించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా గంగాధర రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా బుర్ర స్వప్న , మోసం వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా పెద్దిరాజు సత్యనారాయణ రాజు, అనివేని శ్రీనివాస్,శ్రీధర్ లను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు వారు తెలియజేశారు భవిష్యత్తులో బీసీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని వారికి తెలిపారు. నూతన ఉమ్మడి జిల్లా కమిటీ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెళ్లి కావడం లేదని యువకుడు ఆత్మహత్య

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన గాజుల మనోజ్(28) అనే యువకుడు తనకు పెండ్లి కావటం లేదని మద్యము తాగుటకు బానిసై చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు. కుటుంబ సభ్యుల, పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 4న రాత్రి ఇంట్లోనుండి బయటకు వెళ్లి రాయికల్ శివారు లోని దేవుని మర్రి వద్ద చెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడనీ,మృతుని తండ్రి గాజుల నర్సయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య, మంథని**

మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ,ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న బిసి కులగణన ను, ఎస్సీల వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయ న్నారు.సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీ లు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కులగనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమైనట్లు తెలిపారు.గత 30



సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా కులగనన చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల కు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా బీసీలకు, ఎస్సీ లకు సంబంధించిన ఏ బి సి డి కుల వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ముందుకు నడిపించి బిల్లును పాస్ చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా వారికి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు కిషన్ జి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆయిల్ శ్రీనివాస్, అక్కపాక సంపత్,సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకు లు,మహిళ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అభిమా నులు పాల్గొన్నారు.

## డైరెక్టర్‌లు లేని సింగరేణి

-ఇంటర్వ్యూలకు మోక్షం ఎప్పుడో?

**సూర్య, సెంటినరీ కాలనీ**

వందేళ్ల చరిత్రకు పైబడి కలిగిన సింగరేణి సంస్థ కు డైరెక్టర్‌లు లేక 5 రోజులు గడుస్తుంది. తెలంగాణ లో అతిపెద్ద సంస్థ అయిన సింగరేణి సంస్థ ఖమ్మం టు ఆసిఫాబాద్ వరకు గోదావరి తీరాన విస్తరించి ఉంది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 11 డివిజన్ లలో 22 అండర్ గ్రౌండ్ మైన్స్, 17 ఓపెన్ కాస్ట్ లు ఉన్నాయి. సుమారు 42 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. ప్రతి సంవత్సరం 70 మిలియన్ టన్నుల బొగ్గు తీయడం తో పాటు సుమారు రూ.2500/- కోట్లకు పైగా లాభాలు ఆర్జిస్తున్న సంస్థ సింగరేణి. సంస్థలో ప్రస్తుతం డైరెక్టర్(ఈ అండ్ఎం) డి.సత్యనారాయణ రావు ఉండగా ఆయనకు డైరెక్టర్ (ఆపరేషన్స్) అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక మరో డైరెక్టర్(పిఅండ్ పి) జి.వెంక టేశ్వర్ రెడ్డి కి అదనపు డైరెక్టర్(పా) పోస్ట్ అప్పగించారు. ఆయన డైరెక్టర్ పదవి కాలం జనవరి-31 వ తేదీ తో ముగిసింది. జూలై-31 వ తేదీ వరకు రిటైర్డ్ కానున్న డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి పదవి పొడిగింపు వస్తుందో లేదా వేచి చూడాల్సి వస్తుంది. దీనికి తోడు ఆయన జనవరి-31న తన రాజీనామా పత్రాన్ని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కి అప్పగించారు. పదవీకాలం పొడిగిస్తే మరో ఆరు నెలలు పనిచేస్తారు. ఇక అసలు పోస్టులో ఉన్న డైరెక్టర్ ఎన్.వి.కె.శ్రీనివాస్ గత 4 నెలలుగా సింగ రేణి లో ఆయన ఆచూకీ లేదు. ఆయన పదవిలో ఉన్నాడా ? లేదా అనే విషయం కూడా ఎవరికీ తెలియదు. గత వారం రోజుల క్రితం ఒక డైరెక్టర్ పోస్ట్ కు ఐదుగురు జీఎంలను హైదరాబాద్ కి పిలిచారు. కానీ ఇంటర్వ్యూ లు కాలేదు. ప్రస్తుతం డైరెక్టర్ రెండు పోస్టులకు ఇంటర్వ్యూలు ఉంటాయా, ఒక్క పోస్టు కు ఇంటర్వ్యూలు ఉంటాయా అనేది అగమ్యగోచరంగా మారిం ది. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి దిశ, దశ నిర్దేశించే డైరెక్టర్ లు లేకపోవడానికి రాజకీయ క్రీ నీడ వెంటాడుతుందనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రతిసారి డైరెక్టర్ పోస్టు కు పొడిగింపు వారం రోజుల ముందుగానే ఆర్డర్ లు వచ్చే ఈ సంస్థ లో ఇంత జాప్యం ఎందుకు జరుగుతుందో ? అనే గుసగుసలు వినబడుతున్నాయి.

## రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

- సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. మందమర్రి ఏరియా కే.కే.ఓ.సి.పి గనిని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సంద ర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, నా రక్షణ నాదే బాధ్యత నుండి నా రక్షణ నా కుటుంబ బాధ్యతగా మనకు మనమే స్వతహాగా రక్షణ పొందాలని వారు అన్నారు. పని స్థలాల్లో తొందరపాటుతనం, చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగు తాయన్నారు. పని స్థలాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిదన్నారు. సూపర్వైజర్లు ముందుగా పక్కాగా పని స్థలాలను పర్యవేక్షించాలన్నారు.ప్రతి ఒక్కరు సంస్థ తమదనే భావనతో పని చేస్తే ప్రగతి ఫలాలు విరబూస్తాయని చెప్పారు. అదే విధంగా సంస్థ నిర్దేశిం చిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను ప్రతి ఒక్కరు చేరుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘు కుమార్, కేకే ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య, ఏఎస్ఓ ఎం.రవీందర్, కే.కే ఓసిపి ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ సురేష్, ఇన్చార్జి మేనేజర్ శ్రీధర్ గౌడ్, సేఫ్టీ ఆఫీసర్ కుష్వా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**సూర్య, కోనరావుపేట**



మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోనరావుపేట మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపు పరశురాములు అన్నారు. మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చలో సెక్ర టేరియట్, సీఎం మంత్రుల ఇళ్ల ముట్టడిలో భాగంగా కోనరావుపేట పోలీసులు మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్ట్ ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ....గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులకై పోరాడుతున్న మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలతో పాటు పలు అభివృద్ధి పనులు అప్పులు తెచ్చి అధికారుల పర్యవేక్షణలో పనులను పూర్తి చేశామని, 14 నెలలుగా బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుం దని విమర్శించారు.బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం కేవలం సర్పంచ్లపై కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభు త్వం స్పందించి మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, వంశీకృష్ణ, కదిరి శ్రీనివాస్, రాముల నాయక్, మాట్ల అశోక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## సుందిళ్ల గ్రామానికి న్యాయం చేయని సింగరేణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సుందిళ్ల గ్రామానికి సింగరేణి సంస్థ న్యాయం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీపీ-5 విస్తరణ పనుల్లో భాగంగా సుందిళ్ల లో జరుగుతున్న పనులను రైతులు అడ్డుకున్నారు. సుందిళ్ల గ్రామ భూముల లో సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రైతుల హక్కులను మరియు కోర్టు ఆర్డర్లను కాలరాస్తూ వారి అవార్డుల కోసం రైతులను రోడ్డున పడేస్తున్నారన్నారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం రైతులతో రెండు సంవత్సరాల కాలయాపన తర్వాత వారికి ఉత్పత్తి కావాలంటే ఈ భూములు అవసరంగా మారాయని, దాని దృష్టిలో పెట్టుకొని 419 సర్వే నెంబర్ లో పనులు ప్రారంభించేందుకు గత 15 రోజులుగా సింగరేణి అధికారులు



రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. హైకోర్టు ఉత్తర్వులు అనుసరిస్తూ వారి భూములను అన్యాయంగా తీసుకోవడం ఆపేయాలని రైతులు కోరుతున్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉండకూడదు

- ఆర్ డబ్ల్యూ ఏస్ ఏఈఈ అభిషేక్ రావు

**సూర్య, బోయినపల్లి**



రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ఉండడం కోసం ముందస్తు చర్యలలో భాగంగా వివిధ గ్రామాలను ఆర్ డబ్ల్యూ ఏస్ ఏఈఈ అభిషేక్ రావు తనిఖీ చేశారు.ఈ నెల పదవ తేదీ లోగా అన్ని గ్రామాలను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకుంటామన్నారు. బుధ వారం బోయినపల్లి మండలం మల్లాపూర్,మన్వాడ, కొత్తపేట గ్రామాలలో నీటి సరఫరా స్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యదర్శులను అడిగి తెలు సుకున్నారు.గ్రామాలలో చేతిపంపులు, మంచి నీటి సరఫరా మోటార్లను పరిశీలించారు. ఏమైనా రిపేర్స్ తలెత్తితే 24 గంటలలోగా బాగు చేయించా లని కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, హెల్పర్లు, పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి

- లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి అని లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామవాసి జాపతి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులు తన యొక్క నేత్రాలను దానం చేయు టకు ముందుకు రావడం జరిగింది. ఇట్టి విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్, కార్యదర్శి లింగమూర్తి ని సంప్రదించారు. వెంటనే కరీంనగర్ లోని ఎల్ వి ప్రసాద్ సంస్థ నుంచి వచ్చిన టెక్నీషియన్ ప్రదీప్,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో జాపతి రాజయ్య నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు పంపడం జరిగింది. ఒకరికి దృష్టిని బహుమతిగా ఇవ్వడం ఎంతో గౌరవప్రదమైన విషయమని, అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న జాపతి రాజయ్య కుమారులు శ్రీనివాస్, శేఖర్ కూతురు రమ మరియు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేష్, సమ్మయ్య, గొట్టెముక్కుల మల్లేష్, బిరుదు లక్ష్మణ్, కొట్టె వేణు, విరవెన సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన సెస్ రిటైర్డ్ ఉద్యోగి మద్దూరి రాంరెడ్డి గారి తల్లి శంకరవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, కోనరావుపేట సింగిల్ విండో ఛైర్మన్ బంద నర్సయ్య యాదవ్,వైస్ చైర్మన్ భూమారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కాసర్ల మల్లారెడ్డి, లింగారెడ్డి, శివతేజ రావు తదితరులు ఉన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణపై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.విజయలక్ష్మి

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు కుట్టు మిషన్ శిక్షణపై సర్టిఫికెట్ కోర్సును బుధవారం ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల చదువుతోపాటు జీవితంలో కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉపయోగపడుతుందని , తర్వాత బతుకు భరోసాకు ఈ శిక్షణ ఎంతగానో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ ప్రభాకర్, అధ్యాపక బృందం ధర్మపురి శ్రావణ్, ఆది విష్ణు, బిక్షమ య్య, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్,భార్గవి,దీపిక, శైలజ పాల్గొన్నారు.